మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ఫొటోగ్రఫీ అనేక అంశాలను తెలియజేస్తుంది

◆ మహబూబ్‌నగర్ జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ఫొటోగ్రాఫర్లందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్లు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లతో తన చాంబర్‌లో కేక్‌ను కట్‌చేసి ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఫొటోగ్రఫీ అనేక అంశాలను తెలియజేస్తుందని, ముఖ్యంగా వెయ్యిపదాలను తెలియజేసే అంశాలను ఒక్క ఫొటో ద్వారా తెలుసుకోవచ్చుని, అలాంటి ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఫొటోగ్రాఫర్లు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లు వారు తీసిన ఫొటోలతో ఒక ఎగ్జిబిషన్ ప్రదర్శించాలని సూచించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహించిన పోటీలలో జిల్లాకు చెందిన సాక్షి ఫొటో గ్రాఫర్ భాస్కరాచారికి 3వ బహుమతి రాగా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్‌చేస్తున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

## చిన్నపిల్లలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా నవ్వుతూ ఉండాలి: జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్



చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలసదనంలో పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఏనుగొండ శాంతివనం, అనాథ శరణాలయంలోని అనాథ పిల్లలకు కూడా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రో త్సవాలలో భాగంగా ఈనెల 8 నుండి అనేక కార్యక్రమాలను నిర్వహస్తున్నామని, ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలలోని వారికి ఆసుపత్రులలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని, ఎల్లప్పుడు వారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి జరీ నాబేగంను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బాలసదనంలో డార్మెట్రీని, కిచెన్, సిక్‌రూమ్ అన్నింటిని తనిఖీ చేసి బాలసదనంలోని పిల్లలకు కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనం తరం ఏనుగొండలోని అనాధాశ్రమంలో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసిన తార్వత మాట్లాడుతూ బాగా చదువుకుని వృద్దిలోకి రావాలని, మంచి మంచి స్థానాలలో పిల్లలు ఉండాలని ఆకాం క్షించారు. ఆ తర్వాత ఇంఛార్జి కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన తర్వాత మాట్లాడుతూ వారందరూ త్వరగా కోలుకుని ఇళ్లకు వెళ్లిపోయి ఆరోగ్యంగా ఉండా లని ఆకాంక్షించారు. కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనాబేగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లయన్ నటరాజ్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. రాంకిషన్, డా. రమేష్, డా. జీవన్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

**రాజాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో మాటామంతి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో అతి త్వరలో పర్యటిస్తానని అన్నారు. గ్రామాల్లో పర్యటన సందర్భంగా అక్కడి కాంగ్రెస్ కార్యకర్తలతో మమేకమై అందరిని కలుపుకుని ముందుకెళ్తానని చెప్పారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి స్వయంగా వెళ్లి వివరిస్తానని అన్నారు. టిపిసిసి అధిష్టానం నిర్ణయం మేరకు నా పర్యటన లేదా అందుబాటులో ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నట్లయితే వారిని వెంటనే కలిసి నేనున్నా అనే మనోధైర్యాన్ని ఇవ్వటానికి నేను ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని ఎర్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల్లో జెండా ఎగురవేసేందుకు ఇప్పటినుండే మనమందరం కలిసి మెలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, చిన్న శ్రీశైలంయాదవ్, జీవన్‌రెడ్డి, సత్యం, నజీర్‌బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాలెమోని లింగం, రమేష్ నాయక్, బాలు, ఆంజనేయులు, రవి, శ్రీను, రాజు, చింటు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం



సహపంక్తి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ హరిచందన

**నారాయణపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:** స్వతంత్రం వచ్చి 75వ వసంతం పూర్తి చేసుకుని 76వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వజ్రోత్సవాలను జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన జిల్లా కేంద్రంలోని అనాథ ఆశ్రమంలో కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనాధాశ్రమంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులకు గోపిక, శ్రీకృష్ణుని, యశోదమ్మల వేషధారణలో ఉండడంతో చూసి వారికి జన్మాష్టమి పండగ శుభాకాంక్షలు తెలిపారు. వెన్న తయారుచేసే అలంకరణ చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. అనాధాశ్రమం కంటే ముందు చిన్నపిల్లల వైద్యశాలకు చేరుకుని గర్భిణీలకు పండ్లను పంపిణీ చేసి అక్కడే ఉన్న దయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పద్మజారాణి, ఆర్డీఓ రామచందర్‌నాయక్, జిల్లా అధికారులు హతిరాం, శివప్రసాద్, వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ సునిత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ హరి నారాయణ భట్టడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు19, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన బాట కిష్టమ్మకు మంజూరైన రూ.29వేలు, మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేష్‌కు మంజూరైన రూ.28వేలు, తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన జయమ్మకు మంజూరైన రూ.60వేలు, వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన నిర్మలకు మంజూరైన రూ.19వేలు, సుగుణమ్మకు మంజూరైన రూ.46వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిటవరమన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారని, సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, షాన్‌వాజ్‌ఖాన్, గోళి సురేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి పల్లెపల్లెకు మాదిగ దండోరా..

● ఎమ్మార్పిఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెపోగు శ్రీనివాసులు

**మహబూబ్‌నగర్, ఆగస్టు19, ప్రభాతవార్త:** జిల్లాలో శనివారం నుంచి పల్లెపల్లెకు మాదిగ దండోరా కార్యక్రమం చేపట్టనున్నట్లు టీఎస్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగన ప్రసిడెంట్ మల్లెపోగు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో అయన మాట్లాడారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో మాదిగలకు ఏమి అభివృద్ధి జరుగలేదని తీవ్ర నష్టమే జరిగిందన్నారు. కారంచేడులో ప్రారంభమైన దళితుల మీది భౌతిక దాడులు నేటికి కొనసాగుతున్నాయన్నారు. దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు అయిపోయిన వాటిని పురుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వీటిని పట్టించుకోవడం లేదన్నారు. అన్యాక్రాంతం అయిన దళితుల అసైన్డ్ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లతో అగ్రకులాల భూస్వాముల చేతుల్లో ఉన్నాయనివాటిని 1977లో అమలు చేసి చట్టం మేరకు దళితులకు సంబంధించిన భూములను ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంలో అధికారుల చూట్టు తిరిగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగలు అలుపెరగని పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మాదిగల పరిస్థితి దారుణంగా మరాఇందన్నారు. గ్రామాల్లో స్వంత ఇండ్లు లేక పూరి గుడిసేల్లో జీవనం సాగిస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు. చస్తే పెట్టెందుకు స్థలం లేదని, కొన్ని చోట్ల స్థలం ఉన్న వాటికి పహరీ గోడలు లేవని, అవి కబ్జాలకు గురవుతున్నాయని అన్నారు. మహిళ ఉద్యోగులపై వేదింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అంశాలపై పల్లెపల్లెకు మాదిగ దండోరా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి బదితులకు న్యాయం జరిగేలా ఎమ్మార్పిఎస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు పట్టణ అద్యక్షులు జయన్న, కృష్ణసాయి, కుమార్, రాజు, తదితరులు పాల్గోన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెపోగు శ్రీనివాసులు

# స్వాతంత్ర్య సమరయోధులు ముత్యాలు ఆశయాలను కొనసాగిద్దాం!

- వెల్దండ జాతిపిత బిక్కుమండ్ల వర్థంతి వేడుకలు

**వెల్దండ, ఆగస్టు19, ప్రభాతవార్త:** మహాత్ములు కొందరే పుడుతారు. పుట్టాక కొందరు మహాత్ము లవుతే... మొదటి కోవ గాంధీజీ అయితే...రెండో కోవకు చెందిన వారు బిక్కుమండ్ల ముత్యాలు. అందుకే గాంధీజీ దేశానికి జాతిపిత అయితే...బిక్కుమండ్ల ముత్యాలు వెల్దండ, కల్వకుర్తి ప్రాంతాలకు జాతిపితగా నిలి చారు. అనితర సాధ్యమైన బాపుజీ బాటలో నడిచి దేశానికే ఆదర్శంగా నిలిచారు. స్వాతంత్ర్య సమర యోధు లు, వెల్దండ తొలి సర్పంచ్, కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు బిక్కుమండ్ల ముత్యాలు ఆశయాలను కొనసాగించాలని వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బిక్కుమండ్ల వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి అధ్యక్షతన బిక్కుమండ్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆలయంలో బిక్కుమండ్ల ముత్యాలు పేరిట ప్రత్యేక పూజలు గావించి గ్రామంలో నెలకొల్పిన ముత్యాలు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని బిక్కుమండ్ల విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా గుండాల రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో ఉన్న ఆయన సమాధి వద్దకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు విచ్చేసి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బిక్కుమండ్ల కనిపిస్తే కాల్చేస్తామని హెచ్చరించినా... వెన్నుచూపని ధీరుడు. నాటి బ్రిటిష్, నిజాం సర్కార్‌లను ఎదురించి దేశ దాస్య సృంకలాలు తెంచడానికి తెగించి పోరాడిన యోధుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో కర్నూల్‌లోని జైలులో కొద్ధి రోజులు ఉన్నారన్నారు. సబర్మతి ఒడ్డున బాపూజీ ఆశ్రమానికి చేరుకొని అక్కడ గాంధీజిని కలిసి ఆయన స్ఫూర్తిని పొందారు. ఆ తర్వాత జీవితాంతం బాపూజీ చూయించిన ఆశయ సాధనలో నడిచారని ఆయన పేర్కొన్నారు. నిలువెల్ల స్వార్థం, బంధుప్రీతి రాజ్యమేలుతున్న సమాజంలో సేవే లక్ష్యంగా... సత్యమే మార్గంగా సొంత గూడు లేకున్నా... నిజాయితీగా బ్రతికిన మహ మనిషి ముత్యాలు అని ఆయన సేవలను కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోనే వెల్దండ గ్రామానికి మొదటగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఆయనకు ఉన్న 12 ఎకరాల స్థలంలో విద్యాలయాల కోసం ఉచితంగా అందజేశారు. అట్టి స్థలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాలు నేడు విరాజిల్లుతున్నాయి. బిక్కుమండ్ల వర్థంతి వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గిరి, ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.అలీమ్, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ప్రిన్సిపాల్ పుష్పలత, మంజుల, గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ తాటికొండ కృష్ణారెడ్డి, నాయకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, మట్ట నిరంజన్‌గౌడ్, బుచ్చయ్య, మధుసూదన్, మదన్‌గౌడ్, పాపిశెట్టి రాము, ఆనంద్, పూరి వజ్రలింగం, మిర్యాల రాజయ్య, ప్రభాకర్, బిక్కుమండ్ల శ్రీనివాసులు, మల్లయ్య, శంకర్, వెంకట్రాములు, జహేదాబేగం, ప్రసాద్, సమీర్ అహ్మెద్ షేక్, అంజయ్య, కోటి, కృష్ణయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



ముత్యాలు విగ్రహానికి పూలమాలలు వేసి, ముత్యాలు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూతురు షర్మిల

**మక్తల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూతురు షర్మిల పాదయాత్ర నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగింది. పెద్దపొర్ల గ్రామం నుంచి ఉదయం ప్రారంభమైన యాత్రలో దారి పొడవునా వాహనదారులు, ప్రయాణీకులు వివిధ గ్రామాల ప్రజలు షర్మిలతో కరచాలనం చేస్తూ ఫొటోలు దిగుతూ తమ సమస్యలను షర్మిలకు వివరించారు. లింగంపల్లి గ్రామంలో రహదారిపై ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు డప్పు దరువులతో స్వాగతం పలికారు. సమావేశంలో మహిళలు పెద్ద ఎత్తున సమస్యలను షర్మిలకు వివరించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఇచ్చిన హామీలను గాలికొదిలేసారని అన్నారు. ప్రజలకు ఉచితంగా 24 గంటల కరెంటు, డబుల్ బెడ్‌రూం ఇల్లు, మూడెకరాల వ్యవసాయ భూమి ఇలా చెప్పుకుంటూ పోతే కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని అన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని పాలకులకు చరమగీతం పాడాలని అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీని ఆదరించాలని, దీవించండని కోరారు. రాబోయే కాలంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన పనులను తెలియజేయాలన్నారు. తెలంగాణలో పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గంగాధర్, జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## పోటీలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
● క్రీడా సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో వజ్రోత్సవాలను పురస్కరించుకుని వివిధ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా క్రీడా సంబరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ పోటీలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం గౌరవాధ్యక్షులు బిఎస్ ఆనంద్, అధికారి రమేష్‌బాబు, తెరాస పార్టీ నాయకులు రమేష్ నాయుడు, జంబు రామన్‌గౌడ్, కురుమన్న, ధర్మనాయుడు, గద్వాల మండలం యూత్ అధ్యక్షుడు వేణు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

## రోగులకు స్వీట్లు, పండ్లు అందజేసిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్

**గద్వాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీహర్ష, జిల్లా వైద్యాధికారి చందునాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం కెసిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యల్లో పేదరికం ఒకటన్నారు. దేశం బాగుండాలంటే ప్రజలు బాగుండాలని తెలిపారు. నిరుద్యోగం, మతతత్వాన్ని సమూలంగా దేశం నుంచి రూపుమాపాలని వెల్లడించారు. ప్రపంచానికి దిక్సూచిలా భారతదేశం ఎదగాలన్నారు. తెలంగాణ రా ష్ట్రంలో వైద్యరంగంలో ముందుండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, తెరాస పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, జంబురామన్‌గౌడ్, కురుమన్న, గంట రమేష్, గద్వాల మండల యూత్ అధ్యక్షుడు వేణు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- బాలకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు
- గ్రామాల చావుడిలతో పాటు పాఠశాలల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు




గోపికల వేషధారణలో కోలాటం ఆడుతున్న చిన్నారులు, చిన్ని కృష్ణుడు భువన్

**భూత్పూర్, ఆగస్టు19, ప్రభాతవార్త:** భగవానుడైన శ్రీకృష్ణపరమాత్ముడి జన్మదిన ఉత్సవం కృష్ణాష్టమి వేడుకల్ని శుక్రవారం ఆయా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలల్లో మహిళలు, బాలబాలికలు ఘనంగాను వైభవంగా జరిపారు. చిన్ని కృష్ణుని వేషధారణలు, గోపికల వేషధారణలతో చిన్నారులు పలువురిని అలరించారు. చిన్ని కృష్ణునికిష్టమైన వెన్నతో పాటు పాలు, పెరుగులతో ఘటాలలో ఏర్పాటు చేసి గ్రామ చావుడిలు, పాఠశాలల ఆవరణలో ఉట్లు కొట్టే కార్యక్రమం చూపరుల్ని ఇట్టే ఆకర్శించాయి. చిన్ని కృష్ణుని వేషధారణలతో బుడిబుడి అడుగుల మాటలు సైతం రాని చిన్నారులు ఇటు తల్లితండ్రులు, అటు చూపరుల్ని అమితంగా ఆకట్టుకున్నారు. ఇదే క్రమంలో భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో బాలబాలికలు కోలాటాలు, చెక్కభజనలు, ఆటపాటలతో గోపికలు, కృష్ణ వేషధారణలతో ఇటు పాఠశాల యాజమాన్యం, అటు తల్లితండ్రుల్ని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. చక్కటి ఆవభావాలు, అభినయం ప్రదర్శించిన చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య, ప్రిన్సిపాల్ చాముండేశ్వరి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు షబానాబేగం, మతీన్ బేగం, అస్రఫ్ సుల్తానా, షనాబేగం, కాడ్లూర్ సృష్టి, మానస తదితరులు పాల్గొన్నారు. చిన్ని కృష్ణుడిగా నర్సరీ విద్యార్థి మోక్షజ్ఞ(చెర్రి)అత్యద్భుతంగా అభినయించారు. చిన్నారి మోక్షజ్ఞను పలువురు ప్రశంసించారు.

**పాన్‌గల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రం తో పాటు మండలంలోని గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గ్రామాలలో చిన్నారులను కృష్ణుడు, గోపికలలుగా అలంకరించారు. మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించి పాఠశాల విద్యార్థులను శ్రీకృష్ణుడిగా, గోపికలుగా అలంకరించారు. మండల పరిధిలోని రుమొద్దుల గ్రామం లై సైతం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తిస్వామి హుండీ లెక్కింపు

**చిన్నచింతకుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త:** తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా భక్తులు భావించే శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు నగదు రూపేణా హుండీలో సమర్పించిన కానుకలను శుక్రవారం ఆలయ ఈఓ సార శ్రీనివాస్, దేవస్థానం ఛైర్మన్ ఎస్. ప్రతాప్‌రెడ్డి, దేవస్థానం ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో హుండీని లెక్కించారు. రూ. 4 లక్షల 10 వేల 862 ఆదాయం దేవాలయానికి రావడం జరిగిందని దేవస్థానం ఈఓ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నాగరాజు, శంకర్ యాదవ్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శివానందచారి, ప్రధాన అర్చకులు వెంకటేశ్వరచార్యులు, భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు





గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు

**గద్వాల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి కాన్సెప్ట్ స్కూల్‌లో కృష్ణుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలాలలో గ్రామాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషాలు ధరించి ఆట పాటలతో పాటు చిరు నాటికలు ప్రదర్శించారు. ఉట్టికొట్టే సన్నివేశాల ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి పాఠశాలల వ్యవస్థాపకులు మాట్లాడుతూ విద్యార్థుల చదువులతో పాటు భారతీయ సంస్కృతికి అద్దం పట్టించే మన పండగల ప్రాధాన్యతలను తెలుపుతూ విద్యార్థులలో ఉన్న కళలను బయటికి తీయడంతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను వారిలో నింపడానికి ఇలాంటి పండగలు ఎంతో దోహదపడతాయి. ఈ వేడుకలో వివిధ వేషధారణలతో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రామకృష్ణ, శ్వేత, స్రవంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది ఉన్నారు.

**వేదవాణి కిడ్స్ ప్లే ప్రైమరీ స్కూల్‌లో:** కృష్ణుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వేదవాణి కిడ్స్‌ప్లే పాఠశాలలో, చింతరేవుల శ్రీవేద గాయత్రి స్కూలలో, ఆయా మండలాలలో, గ్రామాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గద్వాల పట్టణంలోని 29వ వార్డు అశోక్‌నగర్ కాలనీలో ఉన్న వేదవాణి ప్రైమరీ కిడ్స్ ప్లే విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషాలు ధరించి ఆటపాటలతో పాటు చిరు నాటికలు ప్రదర్శించారు. ఉట్టి కొట్టే సన్నివేశాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా ఉమేష్ పాఠశాలల వ్యవస్థాపకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు భారతీయ సంస్కృతిని, మన పండగల ప్రాధాన్యతలను తెలుపుతూ వారిలో ఉన్న కళలను బయటికి తీయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను వారిలో నింపడానికి ఇలాంటి పండగలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ వేడుకల్లో వివిధ వేషధారణలతో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరి, సుమన, లక్ష్మి, రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది ఉన్నారు.

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే వివిధ పాఠశాలలో విద్యార్థుల చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పర్వదిన వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు. దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే కోయిల్ సాగర్‌లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.

**అచ్చంపేట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** పట్టణంలోని గోకుల్‌నగర్ కాలనీలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ కమిటి మెంబర్లు వారుగంటి రాజు, మర్రిపల్లి శంకర్, బద్దుల విష్ణు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపించారు. రాత్రి 12 సమయంలో శ్రీ కృష్ణుని ఉయ్యాల కార్యక్రమం చేసి ఉదయం 9 గం.లకు పూజా కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నరసింహగౌడ్, జిల్లా రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు పోకల మనోహర్, మాజీ ఛైర్మన్ తులసిరామ్, గడ్డం రమేష్, బెల్లి బాలరాజు, గడ్డం పర్వతాలు, గడ్డం శంకర్, బెల్లి ఆంజనేయులు, గడ్డం వెంకటయ్య, బెల్లి తిరుపతయ్య, వారుగంటి శ్రీనివాసులు, గడ్డం యాదగిరి, గోర్ల నరసింహ, గొర్ల హరీష్, కుకుడాల చంద్రయ్య, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెనిమిళ్ల గ్రామంలో గ్రామసర్పంచ్ కట్ట వెంకటయ్య అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. సర్పంచ్ వెంకటయ్యతో పాటు ఉపసర్పంచ్ స్వాతి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు,జగదీష్, శేఖర్ ముదిరాజ్, మహేశ్వర్‌రావు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**కెటిదొడ్డి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం కుర్వ రేణప్ప ఇంటి దగ్గర శ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద స్వామి ఆధ్వర్యంలో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమిమీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడు జన్మదినం సందర్భంగా కెటిదొడ్డి మండల ప్రజలందరికి శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ కృష్ణుడు విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు కృష్ణమూర్తి, కుర్వ రేణప్ప, గ్రామ ప్రజలు, విష్ణుచిత్తుడు, సిద్దనగౌడ్, రంగారెడ్డి,నాగరాజు,కిష్టప్ప, తిప్పయ్య వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురర్,ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం వేణుగోపాల స్వామి గుడిఆవరణలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ కుల సంఘం సభ్యులు ఊరేగింపుగా వేణుగోపాల స్వామి గుడికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్లు కొడుతూ సందడి చేశారు. పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా కేరింతలు కొడుతుంటే వైభవంగా ఉట్ల సందడి చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో పానకం, తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమిగా జరుపుకుంటామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

**గోపాల్‌పేట్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైష్ణవ దేవాలయాలకు వెళ్లి పూజలు గావించారు. ముఖ్యంగా ఈ పండుగను యాదవులు ఎంతో ప్రీతి ప్రకారంగా పండుగను జరుపుకున్నారు.

**లింగాల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమిని మండలంలోని వివిధ గ్రామాలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. శుక్రవారం శ్రావణ లక్ష్మి వారం కావడంతో అటు దేవాలయంలోనూ, ఇటు యాదవులు పెద్ద ఎత్తున శ్రీ కృష్ణ జన్మాష్టమిని జరుపుకున్నారు.

అంగన్‌వాడి కేంద్రాలలో గోకులాష్టమి వేడుకలు..గోకులాష్టమి వేడుకల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లింగాల, అప్పాయిపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులు రాధాకృష్ణుడు, గోపికల వేషధారణ ధరించి కోలాటం ఆడుతూ ప్రదర్శించిన ఆటపాటల నృత్య కార్యక్రమాలు అలరించాయి.ఈ సందర్భంగా ఐసిడిఎస్ లింగాల, అప్పాయిపల్లి సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, భారతిలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా అంగన్‌వాడి కేంద్రాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు పిల్లలకు దేశభక్తి ప్రేరణకు దోహదపడుతున్నాయని అన్నారు. దైవభక్తి, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పసిప్రాయంలోనే అవగాహన కల్పించడానికి గోకులాష్టమి వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు.అంగన్‌వాడి కేంద్రాలబలోపేతం కోసంప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.అంగన్‌వాడికేంద్రాలనుసద్వినియోగపరచుకోవాలని కోరారు.

**శ్రీరంగాపూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం, ఆదర్శ విద్యాలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాదారణలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి. బాలబాలికలు పురవీధుల వెంబడి తిరుగుతూ శ్వేతవస్త్రాలు ధరించి గోపాలకృష్ణుని జై కృష్ణ నినాదాలు చేస్తూ ఊరేగింపులో చిన్నారులతో పాటు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ముద్దులొలికె శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.. ప్రగతి విద్యాలయం కరెస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంలో, బోధనలలో శ్రేయస్సు, ధర్మం అనే సందేశం ఉందని తన సందేశంలో పేర్కొన్నారు. శ్రీకృష్ణ భగవానుడు ఖనిష్కం కర్మ" అనే భావన ప్రచారం చేసి, ధర్మ మార్గం ద్వారా పరమ సత్యాన్ని పొందేలా ప్రజలకు జ్ఞానోదయం కలిగించాడని ఆయన తెలిపారు. అలాగే ఆదర్శ విద్యాలయంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధల వేశం ధరించి ఆటలాడారు. అనంతరం ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కరెస్పాండెంట్ జయకృష్ణ మాట్లాడుతూ ఈ జన్మాష్టమి పండుగ మన ఆలోచనలు, మాటలు, చర్యలలో ధర్మం యొక్క మార్గాన్ని అనుసరించడానికి శ్రీకృష్ణ జన్మాష్టమి అందరిని ప్రేరేపించాలని క్రియలలో పుణ్య మార్గాన్ని అనుసరించేలా ప్రేరేపించాలని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలి

- అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లగళ్ల శ్రీధర్



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్స్

**జడ్చర్ల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** నిరుపేదలైన ఫొటోగ్రాఫర్లను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లగళ్ల శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా శుక్రవారం జడ్చర్ల మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బూరెడ్డిపల్లి రోడ్డులో ఉన్న మానసిక వికలాంగుల సత్తేశ్వర ఆశ్రమంలో అన్నదానం చేశారు. మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవనంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్‌రే చిత్రపటానికి అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న ఎంతో మందికి ప్రభుత్వ పరంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘ గౌరవ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నరెందర్, కోశాధికారి రమేష్, సభ్యులు విడియో శ్రీను, ఆర్కెరవి, లక్ష్మిశేఖర్, వెంకటేష్, గుబ్బశ్రీను, సురెందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టం ప్రకారం దరఖాస్తు



**రాజాపూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలో బిజెపి పార్టీ నాయకులు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీ నిధులు వివరాలకై శుక్రవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీకి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి ఉపాధ్యక్షుడు రాచమల్ల యాదగిరి, బిజెపి నాయకులు ఎం. తరుణ్, ఓంప్రకాష్, ఎం. ఆకాష్, పి. కుమార్, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమరచింత తిరంగా ర్యాలీలో కదం తొక్కిన ముస్లింలు



**అమరచింత,ఆగస్టు19 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా ర్యాలీలో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని కదం తొక్కారు. ఈ సందర్భంగా శుక్రవారం నమాజ్ అనంతరం జామియా మసీద్ నుంచి భారీ సంఖ్యలో ముస్లిం యువకులు, ముస్లిం పెద్దలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ బస్టాండ్ సెంటర్ లోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని చేసుకొని గాంధీజీకి పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశంలో మాట్లాడారు భారతస్వాతంత్ర పోరాటంలో ముస్లింలు చురుకైన పాత్ర పోషించారని వారు గుర్తు చేశారు. దేశభక్తి విషయంలో ముస్లింలను కొంత మంది శంకించడం దురదృష్టకర విషయమని అన్నారు. కార్యక్రమంలో జామియా మసీద్ సదర్, ముస్లిం మత పెద్దలు, వివిధ పార్టీల మైనార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## బుద్దారంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**గోపాల్‌పేట,ఆగస్టు19 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల క్యాంపు నిర్వహించారు. దాదాపు 34 మంది అనుమానితులను తెమడ(గల్లా) శాంపిల్స్ సేకరించి జిల్లా ల్యాబ్ కు పంపించినట్లు డా.కెవిఎన్ మార్క్ తెలిపారు. ఈ శిబిరానికి జిల్లా క్షయ ప్రోగ్రాం అధికారి డా.సాయినాథ్ రెడ్డి సందర్శించి మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది చాప కింద నీరులా వ్యాప్తి చెందుతుందని దగ్గు, జ్వరం 15 రోజులు మించి ఉంటే తప్పనిసరి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి అని నిర్ధారణ అయితే పౌష్టికాహారం కొరకు ప్రభుత్వ ఆరు నెలల పాటు రూ.500 చొప్పున బ్యాంకులో జమ చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో డా.హర్షిత, సర్పంచ్ పద్మమ్మ,ఎంపీటీసీ అర్రు శ్రీదేవి,వైద్య సిబ్బంది సురేష్ కుమార్, సుచిత్ర, జ్ఞానేశ్వర్, నాగమణి, పద్మ, ప్రవీణ్ కుమార్,నగేష్, మాధవి, రమేష్ నాయుడు,ఆశా కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి రమేష్ తది తరులు పాల్గొన్నారు.





క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# వృద్ధులు, అనాథ శరణాలయాల్లో పండ్లు పంపిణీ

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ ప్రతి ఆసుపత్రిలోని రోగులకు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లో ఉన్న అనాథలకు, జైళ్లలో ఉన్న ఖైదీలకు శుక్రవారం పండ్లు పంపిణీ కార్యక్రమం ద్వారా పండగ వాతావరణం నెలకొందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి అన్నారు. ఈనెల 8 నుండి 22 వరకు రోజుకో కార్యక్రమం చొప్పున వజ్రోత్సవాలు నిర్వహించుకుంటున్న సందర్భంలో శుక్రవారం జిల్లాలో పండ్ల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని జడ్పీ ఛైర్మన్‌తో పాటు కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులు, మున్సిపల్ ఛైర్మన్లు,నాగర్‌కర్నూల్ నుండి కల్పన, అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ నర్సింహ,మార్కెట్ యార్డు ఛైర్మన్ కృష్ణనాయక్, కొల్లాపూర్ ఎంపిపి భోజ్యానాయక్, ఆర్డీఓలు ఎక్కడికక్కడే పంపిణీ చేశారు. జిల్లాలోని నాలుగు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల్లోని 362 మంది రోగులకు, 5 వృద్ధాశ్రమాల్లోని 111 మంది వృద్ధులకు, 3 అనాథ ఆశ్రమాల్లోని 44 మంది అనాథలకు, జైళ్లలోని 22 మంది ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. జడ్పీ ఛైర్ పర్సన్ పద్మావతి కొల్లాపూర్ చౌరస్తాలోని అనాథాశ్రమం, జిల్లాలోని జైలు, ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి పండ్లు పంపిణీ చేయగా జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ అచ్చంపేట ఎస్ఏవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అచ్చంపేట కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అచ్చంపేట వృద్ధాశ్రమంలో కలెక్టర్ పండ్లు పంపిణీ చేయగా అక్కడి వృద్ధాశ్రమంలో ఉన్నవృద్ధులు ఉత్సాహంగాపాటలు పాడారు. కొల్లాపూర్ మార్కెట్ కమిటి ఛైర్మన్, ఎంపిపి, ఆర్డీఓ, కౌన్సిలర్లు పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తైన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను కల్వకుర్తి పట్టణంలో పలు సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష బాబుల చేతుల మీదుగా సేవ కార్యక్రమాలను చేపట్టారు. వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు, స్వీట్లు, జైలు ఖైదీలకు పండ్లు, స్వీట్లు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులను నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుజూలూరి రమేష్‌బాబు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీటీ రవి, రాఘవేందర్, గోదాం ఇన్‌చార్జి రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్లు శివరాం, యశోదభాయి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమన్వయ కర్త కంది ప్రవీణ్, సంబు వెంకటరమణ,లింగం, తిరుపతయ్య, రేషన్ డీలర్లు ఉన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఘనంగా విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో శుక్రవారం విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో దేవతామూర్తుల విగ్రహప్రతిస్ఠాపన మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ మహోత్స వేడుకలు అంగరంగ వైభంవంగా ప్రారంభించారు. ఈ నెల 21 వరకు గ్రామంలో ఈ మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి గాను జీన్గరాలో గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్బంగా దేవతామూర్తుల విగ్రహప్రతిస్ఠాపన మహోత్సవాలలో భాగంగా పోచమ్మదేవి,నాగదేవతలు,పోతురాజు దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్బంగా పోచమ్మ అమ్మవారి గుడిని శోభాయమానంగా అలంకరించారు.

**ఘనంగా యాగప్రవేశం పూజ:** విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాల మొదటిరోజు శుక్రవారం యాగప్రవేశం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దేవతామూర్తు విగ్రహాల జలాధివాసం, అంకురార్పణం,మంగళహారతి,తీర్థప్రసాదాలు తదతరపూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అలాగే మహోత్సవాలలో ఈ నెల 20న దేవతామూర్తు విగ్రహాల జలాధివాసం నుండి తీసి ధాన్యాధివాసం, మంగళహారతి,తీర్థప్రసాదాలు సాయత్రం 7లకు అమ్మవారి మూలమంత్ర హోమం,మంగళహారతి,తీర్థప్రసాదాలు 21న మండప పూజలు, కళ్యాణ సాహతిష్ఠా హోమం,అమ్మవారి విగ్రహప్రతిష్ఠ పూజ, మహామంగళహారతి,తీర్థప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,పోచమ్మ గుడి కమిటి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సభ్యులు గోవిందు,జి.భాస్కర్‌రెడ్డి,సత్యనారాయణశెట్టిలతో పాటు నిర్వహకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమాలలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



జీన్గరాలలో అలంకరణలో పోచమ్మగుడి, ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న పోచమ్మ అమ్మవారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు



**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఏ. సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యా ర్థులకు శుక్రవారం కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో దేశ స్వాతంత్ర్య పోరాట యోధుల ఫోటోలను, దేశభక్తి, భిన్నత్వంలో ఏకత్వం పెంపొందించేలా, గాంధీ, నేతాజీ, అంబేద్కర్, భగత్‌సింగ్, జవాన్, కిసాన్‌లతో కూడిన ముగ్గురు విద్యార్థులు ముగ్గులు వేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ హైస్కూల్ మేడమ్ లక్ష్మి, భాగ్యలు హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులను 22వ తేదీన అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, సదానందంగౌడ్, రమాకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, పరుశరాం, జుబేరుద్ధిన్, అహ్మద్‌అలీ, సంతోష్‌గౌడ్, ఖుర్షీద్‌బేగం, బాలయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రైతులకు అవగాహన

**బిజినేపల్లి,ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల పరిదిలోని ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రత్తి పంటలో గులాబి రంగు పురుగు యాజమాన్యంపై కృషి విజ్ఞాన కేంద్రం పాలెం శాస్త్రవేత్తలు రైతులకు ఒక్క రోజు శిక్షణ,ఆవగాహణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సంధర్భంగా డా,వైజి ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్తి పంటలో గులాబి రంగు పురుగు ప్రదాన సమస్య ఆని ఈ పరుగు ఆసిస్తే దాదాపు 75శాతం ప్రత్తి దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు వాటి నివారణకు లింగాకర్షక బుట్టలను ఆమర్చుకోవాలని తెలిపారు,నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆదికంగా ఎర్ర నేలలో ప్రత్తి పంటను సాగు చేస్తున్నారని కావున సమగ్ర సస్యరక్షణపైన రైతుల ఆవగాహణ కల్గి వుండాలని తెలిపారు,గులాబి రంగు పురుగు నివారణకు పరిశోదనలు చేసి రైతులకు సూచనలు ఆందిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో శాస్రవేత్తలుడా,సుధారాణి,డా,గోవర్ధన్,డా,ప్రభాకర్‌రెడ్డి, డా,చిన్నబాబు,డిఏఒవేంకటేశ్వర్లు,ఏడిఏ రమేష్‌బాబు,హిమ,తదితరులు ఉన్నారు,

## ఛాయా చిత్రం తీసి జ్ఞాపకం

**అడ్డాకుల,ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఛాయా చిత్రం సంవత్సరాలుగా గుర్తించుకునే తీసి జ్ఞాపకమని, జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో అడ్డాకుల ప్రొఫెషనల్ ఫోటో,వీడియో యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్‌పిటిసి హాజరయ్యారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురేచిత్రపటానికి ఫోటో గ్రాఫర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి జడ్‌పిటిసిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఫోటోగ్రాఫర్లు, నాయకులు, పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**ధరూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలో 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి నజుమున్నిసాబేగం ఆధ్వర్యంలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జబ్బార్, వైద్యాధికారిణి స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, మండలాల నాయకులు రాజారెడ్డి, జాంపల్లిభరత్, అసిస్టెంట్ బాలకిషన్, వైద్య బృందం పాల్గొన్నారు.

**ఇటిక్యాల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారతదేశ 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టిఆర్ఎస్ నాయకులు, జడ్పీటిసి హనుమంతురెడ్డి, శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సురేష్, కోటేశ్వర్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పాట్లావత్ లక్ష్మణ్ ఎన్నిక

**అడ్డాకుల,ఆగస్టు19, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కారోబార్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తిమ్మాయిపల్లి తాండకు చెందిన పాట్లావత్ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల పంచాయతీ కారోబార్ మరియు సిబ్బంది యూనియన్‌ను హైదరాబాద్‌లో బుదవారం ఎన్నుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ కారోబార్ పాట్లావత్ లక్ష్మణ్ ఎన్నికపట్ల మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పలువురు అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కారోబార్, పంచాయతీ సిబ్బంది సమస్యలపై రాష్ట్ర కమిటీతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు.

## ఆత్మరక్షణకై కరాటేలో రాణించాలి

**చిన్నచింతకుంట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఆత్మరక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని తాయిక్వాండో ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గ్రాండ్ మాస్టర్ యుగందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తాయిక్వాండో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఎల్లో బెల్టుకై పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు విద్యతో పాటు కరాటేలో రాణించాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఉదయం విద్యార్థులకు కరాటే శిక్షణను ఇస్తున్నామని, ఈ కరాటే పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎల్లో బెల్టును ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తైక్వాండో కరాటేలో వివిద స్థాయిలోని ప్రతిభ చాటిన విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆయన తెలిపారు. విద్యార్థులు కరాటే శిక్షణపై ఆసక్తితో నేర్చుకోవాలని ఈ కరాటే శిక్షణలో బాలికలు కూడా నేర్చుకోవాలని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కురువ రమేష్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాస్టర్ రమేష్‌గౌడ్, గ్రామస్తులు కురువ శంకరయ్య పాల్గొన్నారు.

# విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



జడ్చర్లకు చేరిన ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర

**జడ్చర్ల, ఆగస్టు19 ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షుడు భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ చేపట్టిన సమరభేరి సైకిల్‌యాత్ర శుక్రవారం జడ్చర్లకు చేరుకుంది. స్థానిక అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రశాంత్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యారంగంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నప్పటికి విద్యా రంగంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉన్నాయని అన్నారు. అధికారంలోకి రాకముందు కెజి టు పిజి ఉచిత విద్యను అందిస్తామని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్ సర్కార్ అధికారంలోకి వచ్చిన 8 ఏళ్ల కాలంగా ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని మాట్లాడిన ప్రభుత్వం ఇప్పటివరకు అందుకు అవసరమైన పాఠ్య పుస్తకాలను, ఉపాధ్యాయులను, మౌలిక వసతులను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. జిల్లాలోని 17 మండలాలకు 10 మంది ఇంఛార్జి ఎంఈఓలేనని, మధ్యాహ్న భోజనం బిల్లులు అందక అప్పులతో ఏజెన్సీ వాళ్లే నెట్టుకొస్తున్నారని, ఐదేళ్ల క్రితం మొదలైన గురుకులాలకు సొంత భవనాలు లేవని, కోవిడ్ అనంతరం నిత్యావసర ధరలు గణనీయంగా పెరిగినప్పటికి హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు మాత్రం మూడు పూటలకు రూ. 35 చెల్లిస్తున్నారని, ప్రభుత్వ విద్యారంగంపై సవతి తల్లిప్రేమ కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2021 పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకేభాష, ఒకే మతం ఒకే సంస్కృతి అంటూ అశాస్త్రీయ పద్ధతిలో విద్యా విధానానికి రూపకల్పన చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని సమస్యలు లేకుండా సమూల మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేస్తే ఈనెల 18 నుండి 22 వరకు 14 మండలాల మీదుగా వారం రోజులపాటు సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా సంక్షేమ వసతి గృహాలలో మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు విడుదల చేసి ఉపకార వేతనాన్ని సంవత్సరానికి రూ. 50వేలకు పెంచాలని, పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలు, హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేసి భోజన బిల్లులు విడుదల చేయాలని, నూతన విద్యావిధానం 2020 రాష్ట్రంలో అమలు చేయకూడదని, దేవరకద్ర నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పడిన అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుంకసారి కురుమూర్తి, ఈశ్వర్, నాయకులు నందు, రాము, చంటి, మాణిక్యప్ప, సిపిఎం నాయకులు జగన్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వాహనదారులకు కౌన్సిలింగ్



వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

**గద్వాల క్రైమ్, ఆగస్టు19 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి రోడ్లపై వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి మద్యం మత్తులో రోడ్లపై వాహనాలు నడుపుతూ పట్టుబడిన 20 మంది సభ్యులకు శుక్రవారం ట్రాఫిక్ కౌన్సిలర్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే దుష్పలితాలను తెలిపారు. ప్రతిరోజు పట్టణంలోని రోడ్డుపై నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి నిబందనలు పాటించేలా వారికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వీటితో పాటు ఈ హైవేపైనే రోడ్డు పక్కన ఉన్న జంక్షన్లను సులభంగా గుర్తించడానికి బ్లింకర్స్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సదుపాయం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న పరిస్థితులను పోలీస్ అధికారులు వీడియో రూపకంగా చూయించారు. అలాగే వారికి ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడ్, పెండింగ్ ఈ చలాన్స్, హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్, ఓవర్‌లోడ్ ప్యాసింజర్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, సెల్‌ఫక్షన్ డ్రైవ్, సీట్ బెల్టు, ఇన్సూరెన్స్ పత్రాలు మొదలైన వాటిని గురించి వివరించారు. అనంతరం వాహనదారులకు మద్యంతాగి ఎప్పుడు మద్యం తాగి వాహనం నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



ఉపాధ్యాయులకు తపస్ సభ్యత్వం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

**ఉప్పునుంతల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు అందజేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, విద్యా వాలంటీర్లను నియమించాలని, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలని, పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా సేవా కన్వీనర్ శేఖర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కమలేకర్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ యువజన నాయకులు

**గద్వాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల పరిధిలోని జులేకల్ గ్రామ మాజీ సర్పంచ్ మార్థమ్మ గురువారం అకాల మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే టిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిషోర్ వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సర ్పంచ్ మహారాజ్, రాజనందం, ఉద య్, దేవరాజ్, జయన్న, ఆనంద్, లెనిన్, వెంకట్రాములు, మద్దిలేటి, బీసన్న, రవి, విజయ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఆధార్ అప్డేట్



**ఖిల్లాఘనపూర్, ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో శుక్రవారం బడిలో చదివే విద్యార్థులకు ఆధార్ అప్డేట్ ఆధార్ నూతన నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఎంఈఓ ఉషారాణి తెలిపారు. 6సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు ఆధార్ లేనివారికి కొత్తగా ఆధార్ కార్డు నమోదు ప్రక్రియను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కేంద్రాలకు వెళ్లకుండా విద్యార్థులు ఎంఆర్సీ కార్యాలయంలో ఆధార్ ఫోటోలు దిగవచ్చునని అన్నారు. చైల్డ్ ఇన్ఫోలో ఆధార్ నెంబర్ లను అప్లోడ్ చేస్తూ తరగతుల వారిగా విద్యార్థుల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఆధార్ కోసం విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలోఎంఐఎస్ కోఆర్డినేటర్ తిరుపతయ్య, సీఆర్పీటు వెంకటేష్, రాములు, ఎంఆర్సీ సిబ్బంది పవన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ



**ఖిల్లాఘనపూర్, ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా రోగులకు శుక్రవారం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్బంగా గత 10రోజులుగా గ్రామాల్లో వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. భారతదేశంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో దేశభక్తిని పెంపొందించుకొని జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, శేఖర్, రాంచందర్, సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, జన్ను మధు, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ భార్గవరామ్, పంచాయితీ కార్యదర్శి రవితేజ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం



ఫోటోగ్రాఫర్స్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

**అమరచింత్, ఆగస్టు19 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలో అమరచింత ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొట్టం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో అందమైన, మధురమైన రూపాలను ఇప్పటికీ, ఎప్పటికీ ఏనాటికీ మదిలో నిలిచిన జ్ఞాపకాలను గుర్తుచేసేవే ఫోటోగ్రఫీ అని అన్నారు. మొట్టమొదటి సారిగా కెమరాను కనుగొన్న సృష్టికర్త 1837లో లూయిస్ డాగూర్ అనే ప్రొఫెసర్ కనుగొన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న కళాకారులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తిలో కొనసాగుతున్న ఫోటోగ్రాఫర్‌ను చేతి వృత్తిగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. కాలాన్ని సైతం బందించగల శక్తి, గతంలోకి తొంగి చూసే జ్ఞాపకాలను నెమరు వేసుకునే సదుపాయం ఒక్క ఫోటోగ్రఫీ లోనే సాధ్యం ఆ దేవుడుకి చాలా ఇష్టం అయిన వాళ్లను మాత్రమే ఈ రంగంలో ఉంచుతాడు, ఎందుకంటే ఇతరులకు మధుర స్మృతులను ఇవ్వడమే కాకుండా వాళ్ల జ్ఞాపకాలను కూడా వాళ్లకు చూపించ కలిగే అదృష్టం, వెసులుబాటు, గొప్పఅవకాశం మనకు కల్పించాడు. అందుకుగాను ఆ దేవుడికి కృతజ్ఞతలు తెలిపారు. అందరికి ప్రపంచ ఫోటోగ్రఫీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరచింత ఫోటో యూనియన్ మండల అధ్యక్షుడు కొట్టం ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి సాలెం రాజ్, రాజారెడ్డి, కోశాధికారి శ్రీధర్, సభ్యులు నారాయణ, మహిమూద్, నరేష్, రవి, జాకీర్, క్రాంతి తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వనపర్తి టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మీడియా ఫోటోగ్రాఫర్లను మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ లు సన్మానించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మీడియాలో పని చేస్తున్నటువంటి ఫోటోగ్రాఫర్ లు రాము, వినోద్, విష్ణుమూర్తి, రమేష్ లను ఘనంగా సన్మానించారు. క్షణకాలం చమక్కుమని మెరిసి మాయమయ్యే అద్భుతాలు సూర్యోదయం, సంధ్యా సమయాల్లో నీలాలు నింగిలో ప్రకృతి సృష్టించే సప్తవర్ణాలు, చెరువు నీటిలో ప్రతిబింబించే అందం, కష్టజీవుల శ్రమ సౌందర్యం..ఇలా ఏ దృశ్యమైనా కావొచ్చు కెమరా కన్ను పడితే శాశ్వతమవుతుంది. ఫోటోగ్రఫీ అనేది మేధస్సుకు సంబందించిన విషయమని ప్రకృతిపై అవగాహన కలిగిన వ్యక్తులు ఎన్నో చిత్రాలను తమ కెమరాలో బందించి సమాజానికి ఉపయోగపడే విధంగా శ్రమిస్తున్న ఫోటోగ్రాఫర్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ అధికారులు పూర్ణచందర్ రెడ్డి, ఆసిఫ్ టీఆర్ఎస్ నాయకులు పుట్ట బాలరాజ్, రాఘవేందర్, రఘు యాదవ్.

**నడిగడ్డ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** విడియో గ్రాఫర్ల దినోత్సవం సందర్బంగా ఫోటో, వీడియో, అసోసియేషన్ ఛైర్మన్ బండల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటో, విడియో గ్రాఫర్‌లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో నగేష్, కాశినాథ్, కృష్ణంరాజు, బషీర్, లక్ష్మన్న, కీర్తి వెంకటేష్, లక్ష్మినారాయణ, మురళి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు ఉన్నారు.



## నిబంధనలు పాటించని పెట్రోల్ బంకు వారిపై చర్యలు తీసుకోండి

### ◆బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్



**వనపర్తి టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని బస్ డిపోకు సమీపంలో గల టీఆర్టీసీ ఫ్యూయల్ ఔట్ లెచ్(హెచ్‌పి) పెట్రోల్ బంకు యాజమాన్యం వారు నిబంధనలు ప్రకారం వాహదారులకు కల్పించవలసిన సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి జిల్లా పౌరసరఫరాల అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంక్ కు వచ్చే వాహనదారులకు కల్పించవచవలసిన సౌకర్యాలు ఈ పెట్రోల్ బంక్ యాజమాన్యం కల్పించడం లేదన్నారు. ముఖ్యంగా ఈ పెట్రోల్ కు వచ్చే వాహనదారులు చెల్లింపులు చేసేందుకు వీలుగా అవసరమైన డిజిటల్ పేమెంట్స్(ఫోన్‌పే, గౌగుల్‌పే) వంటి ఆన్ లైన్ పేమెంట్స్ ఈ బంకులో అందుబాటులో లేవని ఈ బంక్ సిబ్బంది చెబుతూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దేశం మొత్తం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుంటే ఈ బంకు మాకు అవసరం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ అంతే కాకుండా బంకులో వాహనాలకు ఉచితగాలి సౌకర్యం కూడా అందు బాటు లో లేదని, ఇదే కాకుండాఈ బంకు లో పని చేసే సిబ్బంది ఎవరు కూడా డ్రెస్ కోడ్ నిబంధనలను పాటించడం లేదని అన్నారు. ముఖ్యంగా ఈ బంకు లో వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి వీలుగా సంబందిత సెల్ఫ్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ వారి వివరాలు తెలిపే బోర్డు కూడా లేదని అన్నారు. ఈ విషయాలపై బంకు యాజమాన్యం వారిని అడిగితే నిరలక్ష్యంగా సమాధాన మిస్తున్నారని అన్నారు. ఈ పెట్రోల్ బంకు వారిపై చర్యలు తీసుకొని వాహనదారులకు కల్పించవలసిన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు ఎన్నికల ఓటింగ్‌పై అవగాహన



సరస్వతి టెక్నో పాఠశాలలో పార్లమెంటరీ ఎన్నికలపై మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఇటిక్యాల, ఆగస్టు19 ప్రభాతవార్త:** విద్యార్థులకు ఎన్నికల ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకుగాను శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా హైస్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికలపై మాక్ పోలింగ్ నిర్వహించి మాక్ పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో సాధారణ ఎన్నికల మాదిరిగానే ఎన్నికలకు విద్యార్థులను అభ్యర్థులుగా నిలిపి బ్యాలెట్ బాక్సులు వినియోగించి పోలింగ్ జరిపారు. ఈ పోలింగ్‌లో పాఠశాలలోని విద్యార్థులందరు ఓటర్ ఐడి కార్డు చూయించి బ్యాలెట్ పత్రాలపై తమ వేలిముద్రలను వేసి ఓటు హక్కును వినియోగించుకుని బ్యాలెట్ బాక్సులో వేశారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో ఓటుహక్కు ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవచ్చన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం కలగడమే కాక, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చన్నారు. 18 సంత్సరాలు కలిగిన ప్రతి పౌరుడికి ఓటు వజ్రాయుధం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇటిక్యాల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అనంతపురం ఉపసర్పంచ్ రవి, సరస్వతి పాఠశాల డైరెక్టర్ రాధాకృష్ణరెడ్డిలు హాజరై ఈ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకున్నారు. వీరితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ నందిని, ప్రధానో పాధ్యాయురాలు సంద్యారెడ్డి, ఉపాధ్యాయులు అందరు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

## ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

### -నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన అల్వాల శివ రూ.17వేలు, అల్వాల రాఘవేందర్‌గౌడ్‌కు మంజూరైన రూ.20వేల చెక్కులను నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రత్యేక రాష్ట్రంలో సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు. కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలని ఆయన నాయకులకు సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గంగారం రాజుగౌడ్, దిలీప్ తదితరులు ఉన్నారు.



## కనీస వేతనాల జీఓను సవరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**అమరచింత, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కనీస వేతనాల జీఓ నెంబర్ 335 ను సవరించి కొత్త జీఓ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసిల్దార్ సింధూజకు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం 2016న కనీస వేతనాల చట్టం అమలు చేశారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు రోజుకు 600 ఇవ్వాలని నూతన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజీల్, బస్సు చార్జీలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహీందర్, కురుమన్న, భగవంతు, తిరుమలేష్, హనుమంతు, పాల్గొన్నారు.

## చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న గద్వాల మున్సిపల్ ఛైర్మన్

**నడిగడ్డ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలోని చారిత్రాత్మక చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని గద్వాల మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌తోపాటు, చార్మినార్ సిఐ గురునాయుడు దర్శించుకున్నారు. ఈసందర్బంగా ఆలయ అర్చకులు భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి మహాహారతి, తీర్థప్రసాదాలను తీసుకుని అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది. అనంతరం అమ్మవారి కండువాతో ఛైర్మన్ కేశవ్‌ను, సిఐ గురునాయుడును ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరిని అనుగ్రహించాలని అందరి జీవితాలు సుఖసంతోషాలు, శాంతా సౌభాగ్యాలతో నిండి ఉండాలని అమ్మవారి కోరుకున్నట్లు ఛైర్మన్ కేశవ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు క్రాంతికుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ

**నడిగడ్డ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్బంగా రోగులకు, గర్భిణీ స్త్రీలకు, పండ్లు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీహర్ష, జిల్లా వైద్యాధికారి చందునాయక్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో వివిధ రోగాలతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం కెసిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యల్లో పేదరికం ఒకటన్నారు. దేశం బాగుండాలంటే ప్రజలు బాగుండాలని తెలిపారు. నిరుద్యోగం, మతత్వాన్ని సమూలంగా దేశం నుంచి రూపుమాపాలని వెల్లడించారు. ప్రపంచానికి దిక్సూచిలా భారతదేశం ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగంలో ముందుండాలని పేర్కొన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, వైస్ఎంపిపి రామకృష్ణనాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, తెరాస పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, జంబు రామన్‌గౌడ్, కురుమన్న, గంట రమేష్, గద్వాల మండలం యూత్ అధ్యక్షుడు వేణు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

**బిజినేపల్లి, ఆగస్టు19 ప్రభాతవార్త:** గ్రామలలో ఎవ్వరైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని బిజినేపల్లి నూతన ఎస్సై కృష్ణఓబుల్‌రెడ్డి అన్నారు, శుక్రవారం బిజినేపల్లి ఎస్సైగా విధులో చేరిన ఆయన మాట్లాడతూ బాధితులు మధ్యవర్తుల ద్వార కాకుండా నేరుగా పోలిస్‌స్టేషన్‌కు వచ్చి తమ సమస్యపై పిర్యాధు చేయ్యలని కోరారు, భాదితులకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు, గ్రామాలలో నిత్యం పేట్రోలింగ్ వ్యవస్తను పటిష్టపర్చి ధోంగతనాలు ఆక్రమ వ్యాపారాలు జరగకుండా చూస్తామని తెలిపారు,

## బిజినేపల్లి ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మండల మత్స్యకారులు

**బిజినేపల్లి, ఆగస్టు19 ప్రభాతవార్త:** బిజినేపల్లి ఎస్సైగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన కృష్ణఓబుల్‌రెడ్డిని మత్స్యకారుల సంఘం మండల ఆధ్యక్షుడు తుమ్మల ఆల్లోజి ఆధ్వర్యంలో మత్స్యకారులు మర్యదాపూర్వకంగా కలిశారు, ఈ సందర్బంగా బోకేతో స్వాగతం పలికారు ఈ సందర్బంగా మత్స్యకార సంఘం మండల ఆద్యక్షుడు తుమ్మల ఆల్లోజీ మాట్లాడుతూ బిజినేపల్లి ఎస్సైగా పనిచేయబోయె కృష్ణఓబుల్‌రెడ్డికి బిజినేపల్లి మత్స్యకారుల తరుపున దన్యవాదాలు తెలిపారు, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆందరం పాలుపంచుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మస్కూరి బంగారయ్య, ఉపాద్యక్షుడు సోప్పరి భాలస్వామి, సలహదారు బోల కృష్ణయ్య, నట్టల భాలస్వామి, పోలేపల్లి బాలస్వామి, పెంటయ్య, సలాం తదితరులు ఉన్నారు.

## 300 ఫీట్ల జాతీయ జెండాతో ర్యాలీ



300 ఫీట్ల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న ముస్లిం సోదరుల దృశ్యం

**గోపాల్‌పేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని గోపాల్‌పేట మండల మైనార్టీల ఆధ్వర్యంలో 300 ఫీట్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జుమ్మ మజీద్ నుండి, పోలీస్ దగ్గర ఉన్న తెలుగు తల్లి విగ్రహం వరకు ముస్లిం సోదరులు పెద్ద మొత్తంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీ మందా భార్గవి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యులు మతిన్, టీఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, కాశీనాథ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



అమరచింత లో వీఆర్ఏల సమ్మెలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తిరుపతి

**అమరచింత, ఆగస్టు 19 ప్రభాతవార్త:** వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏ ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏ లు కబడ్డీ ఆటలు ఆడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏ లు గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ లకు అసెంబ్లీలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, మహిమూద్, మునిస్వామి, గోవర్ధన్, నరసింహులు, చంద్రకళ, శాంతన్న, జి.శ్రీను, పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

**అడ్డాకుల, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలలో బాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి విజేతగా రేణుక, రెండవ విజేతగా దేవి, మూడవ విజేతగా సునీతలు నిలిచారు. గెలుపొందిన వారికి ఎంపిపి నాగార్జున్ రెడ్డి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మంజుల, ఎపిఎం సుధీర్, ఎంపిడిఓ మంజుల, ఎంపిఓ విజయకుమారి, టీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, పంచాయత కార్యదర్శి నగేష్, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.



విజేతలకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్న ఎంపిపి

## సత్ప్రవర్తనతో అందరితో సమానంగా బతికేలా కృషి చేయాలి

### - మహబూబ్‌నగర్ జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 19 ప్రభాతవార్త:** క్షణికావేశం వల్ల తప్పులు చేసి జైలుకు వచ్చిన వారు సత్ప్రవర్తనతో భవిష్యత్తులో అందరితో సమానంగా బతికేందుకు కృషి చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆయన జిల్లా జైలులోని ఖైదీలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవేశం వల్ల, పొరపాటు వల్ల తప్పు జరిగినప్పటికి జైల్లో ఉన్న ఖైదీలలో మార్పు రావాలని, ప్రపంచంలో మనిషి పుట్టుక రావడం అదృష్టమని, రాబోయే రోజుల్లో సమాజానికి ఎలా ఉపయోగపడాలో ఆలోచించాలని, జైలులో శిక్ష అనుభవించే కాలాన్ని శిక్షణ కాలంగా భావించి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, వాల్మీకి మహర్షి కూడా ఒకప్పుడు దొంగగా ఉండా మహరుషి అయ్యాడని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలిసో, తెలియకో తప్పుచేసి జైలుకు వచ్చినవారు జరిగిపోయిన దాని గురించి బాధపడకుండా జరగబోయే దాని గురించి ఆలోచించాలని, సత్ప్రవర్తనతో, మంచిగా ఉంటూ మానసిక పరివర్తన చెంది జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మంచి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారందరు జైలుకు వెళ్లిన వారేనని వారందరిని ఆదర్శంగా తీసుకుని జైల్లో ఉన్న కాలాన్ని సత్ప్రవర్తనతో గడిపి జైలు కాలాన్ని మంచిగా ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేష్, జైలర్ శ్రీనివాసులు, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, సిఐ, ఎస్సై తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

**కోయిల్‌కొండ,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల స్థాయి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ బి. కృష్ణ, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, ఎంపిడిఓ జయరాం, ఐకెపి ఎపిఎం సునిత పర్యవేక్షించారు. ముగ్గుల పోటీల కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. అంగన్‌వాడి టీచర్లు వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఐకెపి సిసిలు మల్లేష్, కేశవులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉట్కూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 9 గం.లకు స్వాతంత్ర 75వ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మహిళలకు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిపి, జడ్పీటిసి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళా సంఘం సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థినిలు హాజరై మండల స్థాయి రంగవల్లుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## ఇంద్రకుమార్ మేఘ్‌వాల్‌కు నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు

**పెంట్లవెల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాజస్థాన్‌లో కుల వివక్షకు బలైన ఇంద్రకుమార్ మేఘ్‌వాల్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకుల సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధ్యక్షుడు ఏదుల రాముడు నివాళులర్పించారు. కుండలో నీళ్ల తాగితే దళిత విద్యార్థిని కొట్టి చంపిన స్కూల్ టీచర్‌కు ఉరిశిక్ష వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల అధ్యక్షుడు పరమేష్ మాదిగ, వీపనగండ్ల మండల అధ్యక్షులు మీసాల నాగరాజు, మాదిగ బచ్చలకూర లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంకల కురుమూర్తి, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, విద్యార్థులు శ్రీరామ్, గిరిప్రసాద్, బన్ని, ఈశ్వర్, నాగేంద్ర, శివాజీ, తేజ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్‌లోని పాత బస్తీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డిలతో కలిసి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి త్వరలో అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, బాబు, వెంకటయ్య, బాలసాయిలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమద్దాసులవారి జయంతి వేడుకలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శుక్రవారం శ్రీమాన్ హనుమద్దాసులవారి 207వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో శ్రీమాన్ హనుమద్దాసులవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ హనుమద్దాసులవారి జయంతి వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం దేవస్థానంలో 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటకద్ర,ఓగులాయపల్లి గ్రామాల భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఈ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.

## బీజేపీ పార్టీకి ఓబీసీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నెపు వెంకటేష్ రాజీనామా

**వెల్దండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన అన్నెపు వెంకటేష్ బీజేపీ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యుడి పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ ముఖ్య నాయకుల వ్యవహారశైలికి నచ్చకపోవడంతోనే రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. బీజేపీ పార్టీకి రాజీనామా చేయడం బాధకరంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఎల్ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే

**అలంపూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటిక్యాల మండలం సాసనూల్ గ్రామానికి చెందిన వి. సువర్ణ భర్త రాముడు అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా రూ. 1,50,000ల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అందజేశారు. కార్యక్రమంలో తిమ్మాపురం నారాయణ నాయయుడు, చంద్రన్న తదితరులు ఉన్నారు.

## కార్వంగ గ్రామంలో 3 ఐమాక్స్ లైట్ల ఏర్పాటు

**తెల్కపల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కార్వంగ గ్రామంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న సహకారంతో వారి నిధుల నుండి రూ. 6 లక్షల వ్యయంతో గ్రామంలో 3 ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ గాజుల లక్ష్మిదేవి, స్వామి వెంకట్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నకు టిఆర్ఎస్ తెల్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డిలకు గ్రామ సర్పంచ్ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ అమరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**మహబూబ్‌నగర్ టౌన్ ,ఆగస్టు19,ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శుక్రవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుని ముందుకు సాగాలని, అమరుల పోరాటాల త్యాగ ఫలితంగానే స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, ఆర్ఎంఓ సిరాజుద్దీన్, వంశీకృష్ణ, శ్వేత, ప్రసన్న పాల్గొన్నారు.

## బాలల దేశభక్తి కవి సమ్మేళనం

**మహబూబ్‌నగర్,ఆగస్టు19,ప్రభాతవార్త:** భారత వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఆంధ్ర సారస్వత్ పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమ్మేళనంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు కమవి సమ్మేళనంలో అసక్తి కరమైన ప్రతిభ కనబర్చారారు.ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా జాగృతి సాహిత్యవిభాగం కన్వీనర్ డాక్టర్ గన్నోజు శ్రీనివాసాచారి అధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్,బాలస్వామిలు పాల్గొని విద్యార్థులకు జ్ఞాపికలు,బహుమతులను అందించారు.

## ఎంపిడీఓను సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**మహబూబ్‌నగర్,ఆగస్టు19,ప్రభాతవార్త:** హన్వాడ ఎంపిడీఓ దనుంజయ్‌గౌడ్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లు ఘనంగా సన్మా నించారు.మహబూబ్‌నగర్ జిల్లా ఎంపిడీఓల సంఘం అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు పత్తేపూరం వెంకటయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సుజాత,అలివేలు, కృష్ణయ్య,మల్లేష్, అనంతయ్య, చెన్నయ్య, రాంచరన్, రాజు,వేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అవగాహన వర్క్‌షాపు

**మహబూబ్‌నగర్,ఆగస్టు19,ప్రభాతవార్త:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పర్యవేక్షణ,పరిపాలన అంశాలపై శుక్రవారం అవగాహన,వర్క్‌షాపును నాబార్డు,తెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగరన డిసిసిబి చైర్మన్ నిజాంపాషా మజరైయ్యారు.ఈ వర్క్‌షాపులో అన్ని జిల్లాల సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్షులు,డైరెక్టర్లు,అధికారులు హజరైయ్యారు.ముఖ్యంగా పరిపాలనా విధానాలు, పాలక మండలి పాత్ర,వివిధ ఉప కమిటీల యొక్క పాత్రల అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మన్ కోడేరు రవీందర్‌రావు,ఎండి మురళీధర్,జిల్లా సమకార కేంద్ర బ్యాంకు సీఈఓ టీ.లక్ష్మయ్య,ప్రొపెషనల్ డైరెక్టర్ ఎం.రవింద్ర కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సహాయం

**రాజాపూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామ పంచాయతీలోని బచ్చిరెడ్డికుంట తండాలో కట్రావత్ బద్దిబాయి (50) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రఘునందన్, పలుగుతండా సర్పంచ్ రాంగోపాల్, ఉపసర్పంచ్ భీమ్లనాయక్, బిచ్చునాయక్, చందర్‌నాయక్, గోపిసింగ్, కిషన్, రమేష్, జానీ, శంకర్, పాండు, తండావాసులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రాలు

### ● వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాషా

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మతా, శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, వృద్ధాశ్రమం, చిల్డ్రన్ హోమ్ లలో, పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పాల్గొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని మతాశిశు సంరక్షణ కేంద్రంలోని బాలింతలకు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు, ప్రొఫెసర్ సరోజ్ సూద్ ఓల్డ్‌ఏజ్ హోమ్ లోని వృద్ధులకు, చిల్డ్రన్ హోమ్ లోని చిన్నారులకు జిల్లా కలెక్టర్ పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి జిల్లా విద్యా, వైద్య రంగాలలో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు, ఎక్కువ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్నాయని ఆమె తెలిపారు. వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరిగిందని, స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని ఆమె సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని వైద్య సేవల పట్ల అక్కడి బాలింతలు సంతోషం వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య సేవలు అందుతున్నాయని


వృద్ధురాలికి పండ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఆమె వివరించారు. ప్రొఫెసర్ సరోజ సూద్ వృద్ధాశ్రమంలోని వృదులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలపై అడగి తెలుసుకున్నారు. వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చిల్డ్రన్ హోమ్ ను సందర్శించి అక్కడి చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. బాలసదన్ చిన్నారులతో కలిసి భోజనం చేశారు. పట్టుదలతో చదువుకుని మంచి స్థాయిలో నిలబడాలని చిన్నారులకు ఆమె సూచించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. స్వతంత్ర్య


చిల్డ్రన్స్ హోం లో చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్, జడ్పీ చైర్మన్

భారత వైద్య ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేసిన సందర్భంగా ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటిశ్రీధర్,డిఎంహెచ్ఓ డా.రవిశంకర్, డా.నరేందర్, డా.రాజ్ కుమార్, డా.సునందిని, డా.చైతన్య గౌడ్, రెడ్‌క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్, డిడబ్ల్యూఓ పుష్పలత, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### -గోపిక, కృష్ణుల వేషధారణలో అలరించిన చిన్నారులు

**జడ్చర్ల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారి కృష్ణ, గోపికల వేషధారణలతో చేసిన సంస్కృతిక ప్రదర్శనలు, ఊరేగింపు, ఉట్లు కొట్టే కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా సంస్కార భారతి రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు శిశు మందిర్‌లో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఆంజనేయులు, లక్ష్మినారాయణ, వెంకట య్య, పండు కుమార్,నర్సిం లు,ఆచార్యబృందం, పోషకులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్,ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం, ఆదర్శ విద్యాలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి. బాలబాలికలు పురవీధుల వెంబడి తిరుగుతూ శ్వేతవస్త్రాలు ధరించి గోపాలకృష్ణుని జై కృష్ణ నినాదాలు చేస్తూ ఊరేగింపులో చిన్నారులతో పాటు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ముద్దులొలికె శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.. ప్రగతి విద్యాలయం కరెస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంలో, బోధనలలో శ్రేయస్సు, ధర్మం అనే సందేశం ఉందని తన సందేశంలో పేర్కొన్నారు. శ్రీకృష్ణ భగవానుడు ఖనిష్కం కర్మ" అనే భావన ప్రచారం చేసి, ధర్మ మార్గం ద్వారా పరమ సత్యాన్ని పొందేలా ప్రజలకు జ్ఞానోదయం కలిగించాడని ఆయన తెలిపారు. అలాగే ఆదర్శ విద్యాలయంలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధల వేశం ధరించి ఆటలాడారు. అనంతరం ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కరెస్పాండెంట్ జయకృష్ణ మాట్లాడుతూ ఈ జన్మాష్టమి పండుగ మన ఆలోచనలు, మాటలు, చర్యలలో ధర్మం యొక్క మార్గాన్ని అనుసరించడానికి శ్రీకృష్ణ జన్మాష్టమి అందరిని ప్రేరేపించాలని క్రియలలో పుణ్య మార్గాన్ని అనుసరించేలా ప్రేరేపించాలని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల. ఆగస్టు 19. ప్రభాతవార్త:** మండల పరిదిలోని వివిద గ్రామాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వీధులలో భజనలు చేస్తూ ఉట్లను ఊరేగించారు. అనంతరం దేవాలయాలలో ఏర్పాటు చేసిన ఉట్లను యువకులు కర్రలతో కొట్టి వేడుకలను జరుపుకున్నారు.

జడ్పిటిసి విరాళం: కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి మండల కేంద్రంలో వేడుకల నిర్వాహణకు 20వేల రూపాయలు విరాళం అందించారు. ఈకార్యక్రమంలో ఉద్యమ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి,నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**అమరచింత,ఆగస్టు 19 ప్రభాతవార్త:** శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులకు కృష్ణ గోపికలుగా తయారు చేసి పురవీధుల గుండా కోలాటం వేస్తూ ఊరేగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీ అనిల్ కుమార్ రెడ్డి, సమితి అధ్యక్షుడు ఎల్ల బాలస్వామి, కార్యదర్శి మేర్వ రాజు, ప్రబంధ కారి పారువల్లి ఉషన్న, కోశాధికారి జన్ను, నాగరాజు, సహ కార్యదర్శిఎస్.మమత సత్యానారయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అలంపూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత, ప్రబోధ సేవా సమితి జోగులాంబ గద్వాల జిల్లా మండల కమిటి ఎర్రవల్లి చౌరస్తాలో శ్రీ కృష్ణుని జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణజన్మాష్టమిలోని జన్మ రహస్యం ఏంటంటే మోక్షం నుంచి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లుగా గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణపక్షం 15 రోజుల్లో మధ్యలోనున్న అష్టమిరోజు జన్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోదసేవా సమితి ఎర్రవల్లి చౌరస్తా కమిటి అధ్యక్షులు బీమపల్లి, డి. వెంకటేష్, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్,ఆగస్టు19,ప్రభాతవార్త:** కృష్ణాష్టమి సందర్భంగా స్వామి వివేకనంద పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు కృష్ణుడు, రాధికల వేషధరణలతో ఆకట్టుకున్నారు.దేవరకద్ర మండలం పేరూరన


కృష్ణాష్టమి సందర్భంగా ఉట్లు కొడుతున్న చిన్నారులు









గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణయ్య అద్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు దరించిన వేషధరణలు చూపరులను ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల నుంచి దేవాలయం వరుకు విద్యార్థులు పదర్శన చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలయ్యజసంజీవసాగర్,రాధ,అరుణ,స్వర్ణ,పవిత్ర పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో:** భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో బాలబాలికలు కోలాటాలు, చెక్కభజనలు,ఆటపాటలతో గోపికలు, కృష్ణ వేషధారణలతో ఇటు పాఠశాల యాజమాన్యం, అటు తల్లితండ్రుల్ని ఆక ట్టుకున్నారు.శ్రీకృష్ణాష్టమి వేడుకలు పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.చక్కటి ఆవభావాలు, అభనయం ప్రదర్శించిన చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య,ప్రిన్సిపాల్ చాముండేశ్వరి బహు మతులు అందజేశారు.

## ఘనంగా మాజీ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**మదనాపురం,ఆగస్టు19 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు వద్దె రాములు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంథాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకలను గోపిస్వామి వేద మంత్రాల ఆశీర్వచనంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం వద్దె రాములు కు గజ మాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జున్ను పద్మావతి, వెంకట్ నారాయణ, స్థానిక సర్పంచ్ రాంనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చీర్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ ల మండల అధ్యక్షుడు కురుమన్న, రైతు బంధు అధ్యక్షుడు హనుమాన్ రావు, జక్కుల నాగన్న యాదవ్, మహదేవన్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సత్యం యాదవ్, పాండు నాయక్, స్థానిక నాయకులు అశోక్, కుమార్, బాలస్వామి, టీకే కృష్ణ, చిన్న రాములు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రథోత్సవం

### -రథోత్సవానికి తరలివచ్చిన భక్తజన సందోహం
### -అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు...


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**వంగూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** శ్రీ గెల్వాలాంబ మాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా భక్త జన సందోహం మధ్య నిర్వహించారు. రథోత్సవాన్ని వివిధ రంగుల పూలతో శోభయామనంగా ముస్తాబు చేసి వేదమంత్రోచ్ఛరణలతో పూర్ణకుంభం పోసి రథోత్సవాన్ని ప్రారంభించారు. అమ్మవారి ఆలయం చుట్టు తిప్పుతున్న సమయంలో ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తును నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు గత 4 రోజుల పాటు కొనసాగగా శుక్రవారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేధ్యాలను సమర్పించారు. శ్రీకృష్ణజన్మష్టమి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ కృష్ణ జనన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు గావించారు. 4 రోజుల పాటు అమ్మవారి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేసి భక్తులకు, ప్రజలకు, దేవాలయ సిబ్బందికి అందుబాటులో ఉన్న పోలీస్ శాఖను ఆలయ చైర్మన్ వెంకటస్వామి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కొత్తగంజీలో కార్డెన్ సేర్చ్



**మహబూబ్‌నగర్,ఆగస్టు19,ప్రభాతవార్త:** మహబూబ్నగర్ పట్టణంలోని కొత్తగంజీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి 9 గంటలకు పోలీసులు కార్డెన్ సేర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం డిఎస్పిఇ మహేష్ అద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా 105 ఇండ్లను పరిశీలించారు.201 ప్రత్యేకమైన వ్యక్తులను గుర్తించారు.26 వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో 43 మంది పోలీసులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ప్రజలకు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## రేవల్లి మండలంలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**రేవల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** రేవల్లి మండలంలో బీజేపీ రాష్ట్ర కార్యరవ్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పర్యటించారు. ఇటావల అగ్ని ప్రమాదానికి గురైన మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన బందెల నారమ్మ ను పరామర్శించి భరోసా కల్పించారు. అనంతరం కేశంపేట పాత తాండాలో ఇటీవల కురిసిన వర్షాలకు పాత ఇండ్లు కూలి మృతి చెందిన లచ్చ నాయక్ కటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జింకల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరుషరాములు, అధికార ప్రతినిధి మణివర్ధన్, ఓం ప్రకాష్ చారి, మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,శంకర్, రాము, శ్రీశైలం, రవీందర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన హోటల్ కార్మికులు



**తెల కపల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండలంలోని హోటల్ కార్మికులు శుక్రవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతురావులు శుక్రవారం సాయంత్రం గౌరవ పూర్వకంగా కలిసి ఈనెల 23న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే హోటల్ కార్మికుల యూనియన్ మహాసభకు సంబంధించిన విషయాన్ని వారికి వివరించినట్లు తెలిపారు. హోటల్ కార్మిక సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి పాదాల పరశురాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కటికర్ల గోపాల్, గౌరవ అధ్యక్షులు మామిళ్లపల్లి యాదయ్యలు ఉన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



**కోయిల్‌కొండ,ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో శుక్రవారం ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవాన్ని ఆ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కృష్ణ, ఎస్సై శ్రీనయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫొటో సృష్టికర్త లూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి ఫొటోను పరిచయం చేసిన వ్యక్తి లూయిస్ అన్నారు. ఆయన ప్రపంచానికి అందించిన సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో మండల, వీడియో, ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు పరంధాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, కోశాధికారి బండి నాగరాజు, సురేష్, హెచ్. శ్రీను, కార్తీక్, కృష్ణయ్య,లింగుపల్లి రాజు, మనోజ్, శివ, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల,ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్బంగా శుక్రవారం సీనియర్ ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ చైర్మన్ బండల వెంకట్రాములు మాట్లాడుతూ ఫొటో, వీడియో గ్రాఫర్‌లకు ఎల్లవేళలా అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానిన తెలిపారు. కార్యక్రమంలో నగేష్,కాశినాథ్, కృష్ణంరాజు, బషీర్, లక్ష్మన్న, కీర్తి, వెంకటేష్, లక్ష్మినారాయణ, మురళి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులను సన్మానించారు.

